నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి: 4  సంచిక: 285  ఆదివారం,08 మార్చ్ 2026  పేజీలు - 8  వెల : 3/-




## మైనర్ పై ట్రంప్ లైంగిక వేధింపులు -- ఎప్‌స్టీన్ కీలక పత్రాలు విడుదల



అమెరికా :వాస్తవ తెలంగాణ: అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం దాడులు కొనసాగుతున్న వేళ .... తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కీలక విషయాలు వెలుగుచూశాయి.

తాను 13–15 ఏండ్ల వయసులో ఉన్నప్పుడు ట్రంప్ తనపై లైంగిక దాడి చేశారంటూ ఓ మహిళ ఆరోపణలకు సంబంధించిన కీలకపత్రాలు విడుదలయ్యాయి. ఇప్పటివరకు విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైళ్లలో ఇవి లేవు. అవి డూప్లికేట్ అని రాసి ఉన్న పత్రాల్లో కలిసిపోవడంతో గతంలో వాటిని విడుదల చేయలేదని న్యాయ శాఖ తెలిపింది. ఆ మహిళ 2019లో ఎఫ్‌బిఐకు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం .... బాలల లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్ న్యూయార్క్ లేదా న్యూ జెర్సీ నగరాలలో తనను ట్రంప్‌నకు 1980లో పరిచయం చేశాడని, అప్పుడు తన వయసు 13–15 మధ్య ఉందని తెలిపింది. తర్వాత ట్రంప్ తనతో బలవంతంగా అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆ మహిళ ఆరోపించింది. తాను తిరస్కరించగా, ట్రంప్ తనను కొట్టాడని వివరించింది. ఈ నేపథ్యంలో ... కీలకమైన ఎప్‌స్టీన్ ఫైళ్లను దాచడానికి ప్రభుత్వం ప్రయత్నించిందని డెమోక్రాట్లు ఆరోపించారు. దీనిపై విచారణకుగాను అటార్నీ జనరల్ బాండీకి సమన్లు జారీ చేయాలని హౌస్ కమిటీ నిర్ణయించింది.

## చిరంజీవికి ఎన్టీఆర్ నేషనల్ అవార్డు



హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ:ప్రముఖ గాయకుడు గద్దర్ పేరిట తెలంగాణ ప్రభుత్వం గద్దర్ ఫిలిం అవార్డ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా 2025వ సంవత్సరానికి గానూ తుది జాబితాను జ్యూరీ శనివారం విడుదల చేసింది. గద్దర్ –2025 ఫిల్మ్ అవార్డ్స్‌లో రాజు వెడ్స్ రాంబాయి, ఛాంపియన్ సినిమాలు అత్యధికంగా అవార్డ్స్ సొంతం చేసుకున్నాయి. తండేల్ సినిమాకు గాను నాగచైతన్యకు ఉత్తమ నటుడిగా అవార్డ్ దక్కింది. రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్ ) మూవీకి గాను ఉత్తమ నటిగా ఎంపికైంది. ప్రముఖ నటుడు చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో గౌరవించనున్నారు. నటుడు కమల్ హాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు దక్కడం విశేషం. గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు సినారే అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది.

## పద్మావతి మహిళా యూనివర్సిటీ పరిశోధనలు అనేక జాతీయ సంస్థలకు ఉపయోగం: గవర్నర్ అబ్దుల్ నజీర్




తిరుపతి, వాస్తవ తెలంగాణ :పద్మావతి మహిళా యూనివర్సిటీ పరిశోధనలు అనేక జాతీయ సంస్థలకు ఉపయోగకరమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఈ పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకు మాత్రమే పరిమితం కాకూడదని సూచించారు. అవి సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 22వ స్నాతకోత్సవ వేడుకలు ఈరోజు(శనివారం) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్, ఆయన సతీమణి సమీరా నజీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ, నగరపాలక సంస్థ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ స్నాతకోత్సవం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త శశికళ సిన్హాకు గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ఆమె చేసిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించారు.


## నేడు భారీ సంఖ్యలో లొంగుబాటు



హైదరాబాద్, వాస్తవ తెలంగాణ :తెలంగాణలో మావోయిస్టు ఉద్యమానికి భారీ దెబ్బ తగిలింది. సీఎం ఏ.రేవంత్ రెడ్డి సమక్షంలో ఇవాళ రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోనున్నారు. 126 మంది మావోయిస్టులు సరెండర్ చేస్తున్నారని సమాచారం. ఇందులో అగ్రనేత దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం లొంగిపోతున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 4 గంటలకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో మీడియా సమావేశం నిర్వహించి ఈ భారీ లొంగుబాటుపై అధికారికంగా వివరాలు వెల్లడించనున్నారు. ఇది తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీ ఊపిరిగా మారనుంది. గతంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు ఇప్పుడు కీలక మలుపు రావడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది.

# పపంచం ఉక్కిరి బిక్కిరి

- టెహ్రాన్‌లో పేలుళ్లు
- "బేషరతుగా లొంగిపోండి"..
- అమెరికా అల్టిమేటం..
- మధ్యప్రాచ్యంలో ముదురుతున్న యుద్ధం
- టెల్ అవీవ్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం..
- అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు
- యుద్ధంలో గల్ఫ్ దేశాలూ సిద్ధం
- హార్ముజ్ జలసంధి మూసివేత
- ప్రపంచం ఆందోళన
- పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి అత్యవసర భేటీ
- భారతీయులకు కేంద్రం అత్యవసర సూచనలు



వాస్తవ తెలంగాణ :ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు తీవ్రరూపం దాల్చాయి. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ నేపథ్యంలో టెహ్రాన్ సహా కీలక అణు స్థావరాలు లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. గల్ఫ్ దేశాలకు యుద్ధం విస్తరించడంతో ప్రపంచవ్యాప్తంగా మూడో ప్రపంచ యుద్ధ భయం పెరుగుతోంది. ఇరాన్ తో అమెరికా, ఇజ్రాయెల్ చెలగాటం తారా స్థాయికి చేరుతోంది. భేషరతుగా లొంగిపోవాలని ఇరాన్ కు అమెరికా అల్టిమేటం జారీ చేయగా.. ప్రతీకార దాడులతో ఇజ్రాయెల్, అమెరికా స్థావరాపై ఇరాన్ చెలరేగిపోతోంది. ఫలితంగా పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధంతో .. సభ్య ప్రపంచ దేశాలు అల్లాడిపోతున్నాయి. ఈ పరిస్థితిపై ఐక్యరాజ్య సమితి కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జగడానికి ఫుల్ స్టాప్ పెట్టాలని భారత్ సహా అనేక ప్రపంచ దేశాలు కోరుతున్న తరుణంలో.. ఈ రోజు శనివారం ఐక్యరాజ్య సమితి అత్యవసర సమావేశం కానుంది. ఇక ఫిబ్రవరి 28, 2026న ఇరాన్ సై ఇజ్రాయెల్, అమెరికా జాయింట్ "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" (ాజూవతీఫఅశీఅ జుజూఅఎ ఖీబతీఎ) నేపథ్యంలో ఈ రెండు దేశాలు ఇరాన్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నాయి. మార్చి 7, 2026 నాటికి ఈ యుద్ధం పశ్చిమ ఆసియా అంతటా విస్తరించింది.

**ఇరాన్ పై భీకర దాడులు**

ఇజ్రాయెల్, అమెరికా దాడులతో ఇరాన్ రక్షణ వ్యవస్థ , నాయకత్వ శ్రేణి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ కేంద్రాలు, వైమానిక రక్షణ వ్యవస్థలు , డ్రోన్ తయారీ కేంద్రాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంది. ఇప్పటి వరకు సుమారు 300కు పైగా ఇరాన్ క్షిపణి లాంచర్లను నిర్వీర్యం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం ఇరాన్ లో భారీగా ప్రాణ నష్టం సంభవించింది . ఇరాన్ రెడ్ క్రెసెంట్ , ఇతర వనరుల ప్రకారం, ఇప్పటి వరకు ఇరాన్‌లో 1,332 మందికి పైగా మరణించారు. ఇందులో సుమారు 1,100 మందికి పౌరులు ఉన్నట్లు అంచనా. లెబనాన్‌లో సుమారు 200 మంది, ఇజ్రాయెల్‌లో 12 మంది పౌరులు మృతి చెందారు. గల్ఫ్ దేశాలలో కూడా సుమారు 9 మంది మరణించినట్లు సమాచారం.

**అణుస్థావరాలే లక్ష్యం**

ఇజ్రాయెల్ , అమెరికా జాయింటుగా చేపట్టిన "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" రెండవ వారానికి చేరింది. శనివారం (మార్చి 7) తెల్లవారుజామున ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు భారీగా దాడులు చేశాయి. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయం , గతంలో సుప్రీం లీడర్ ఖమేనీ నివసించిన ప్రాంతంలోని భూగర్భ బంకర్లను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇరాన్ "బేషరతుగా లొంగిపోయే" వరకు యుద్ధం ఆగదని, మరింత తీవ్రమైన దాడులు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ తన క్షిపణులతో టెల్ అవీవ్ , జెరూసలేం వంటి నగరాలను లక్ష్యంగా చేసుకుంది. శనివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌లో ఎయిర్ రైడ్ సైరన్లు మోగాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్ సమీపంలోని కొన్ని అణు పరిశోధనా కేంద్రాలు నటాంజ్ (చీష్టుఅఓ) అణు ఇంధన కర్మాగారం ప్రవేశ ద్వారాలు ఇజ్రాయెల్ దాడిలో దెబ్బతిన్నాయని ఇజ్రాయెల్ చెబుతోంది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ మార్చి 2–3 తేదీల్లో స్పందిస్తూ.. ప్రధాన అణు వ్యవస్థలకు , రియాక్టర్లకు ఎటువంటి నష్టం జరగలేదని, రేడియోధార్మిక ముప్పు లేదని స్పష్టం చేసింది. ఇరాన్ దాడులకు ధీటుగా సమాధానం ఇస్తూ, ఇజ్రాయెల్ వాయుసేన ఇరాన్ లోని ఇస్ఫాహాన్ మరియు నటాన్జ్ సమీపంలోని కీలక అణు పరిశోధనా కేంద్రాలు, సైనిక స్థావరాల లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్ గగనతలంలో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని అంతర్జాతీయ మీడియా సంస్థలు నివేదిస్తున్నాయి.

**ఇరాన్ దెబ్బకు దెబ్బ**

తన క్షిపణులు. డ్రోన్లతో ఇజ్రాయెల్, అమెరికా స్థావరాలపై ఇరాన్ ఎదురుదాడి చేస్తోంది.

(మిగతా 2లో..)

# ప్రపంచం ఉక్కిరి బిక్కిరి

(మొదటిపేజీ తరువాయి)

ఇజ్రాయెల్ లోని టెల్ అవీవ్, హైఫా , బెన్ గురియన్ విమానాశ్రయం వంటి కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని వందలాది క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. ఇరాన్ తన మిత్రదేశాలు హెజ్బొల్లా, హౌతీ రెబల్స్‌తో కలిసి ఇజ్రాయెల్‌పై ఏకకాలంలో దాడులు ప్రారంభించింది. సుమారు 200 కంటే ఎక్కువ డ్రోన్లు, క్షిపణులను ఇజ్రాయెల్ దిశగా ప్రయోగించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ ఇప్పటి వరకు తొమ్మిది దేశాలపై దాడులు చేసింది. ఇందులో బహ్రెయిన్, ఇరాక్, జోర్డాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉన్నాయి.

**రంగంలోకి .. గల్ఫ్**

ఈ యుద్ధంలో గల్ఫ్ దేశాలు అనివార్యంగా భాగస్వామ్యం కావాల్సి వస్తోంది:ఇరాన్ తన పొరుగున అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేస్తోంది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి నగరాల్లో క్షిపణి శకలాలు పడటం వల్ల పౌర విమానాశ్రయాలు, చమురు క్షేత్రాలు ప్రభావితమయ్యాయి. కువైట్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మూసివేశారు. హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల గల్ఫ్ దేశాల చమురు ఎగుమతులు నిలిచిపోయాయి.

**ఐక్యరాజ్యసమితి అత్యవసర భేటీ**

పరిస్థితి చేయిదాటి పోకుండా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఈరోజు మధ్యాహ్నం అత్యవసరంగా భేటీ కానుంది. ఇరు దేశాలు సంయమనం పాటించాలని భారత్ సహా పలు దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రస్తుతానికి ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య నేరుగా క్షిపణి యుద్ధం ప్రారంభమవ్వడం ప్రపంచవ్యాప్తంగా మూడవ ప్రపంచ యుద్ధ భయాలను కలిగిస్తోంది.

**అమెరికా జోక్యం**

అమెరికా తన యుద్ధ నౌకలను మధ్యధరా సముద్రంలో మోహరించింది. ఇజ్రాయెల్‌కు రక్షణగా అమెరికా వైమానిక దళం రంగంలోకి దిగి, ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లలో సగానికి పైగా గాలిలోనే కూల్చివేసినట్లు పెంటాగన్ ప్రకటించింది.

**భారత్ అప్రమత్తం**

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీజూూ) తన పౌరుల రక్షణ కోసం కీలక సూచనలు చేసింది: ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం మార్చి 3న "అత్యంత జాగ్రత్త" (ఖ్ఎశీర్ ఝుబ్అశీఅ) వహించాలని అడ్వైజరీ జారీ చేసింది. పౌరులు అనవసరంగా బయట తిరగవద్దని, ఇళ్లలోనే ఉండాలని సూచించింది. టెహ్రాన్‌లోని మెజారిటీ భారతీయ విద్యార్థులను రాయబార కార్యాలయం సురక్షిత ప్రాంతాలకు తరలించింది.

**ఇజ్రాయెల్‌లో స్థానిక ప్రభుత్వం** , 'హోమ్ ఫ్రంట్ కమాండ్' ఇచ్చే భద్రతా సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఎవశ్రీ·ూజఱఆజ రాయబార కార్యాలయం కోరింది. ఎల్లప్పుడూ బాంబు షెల్టర్లకు సమీపంలో ఉండాలని అనవసర ప్రయాణాలు చేయవద్దని సూచించింది. ఖతార్ (దోహా) వంటి దేశాల్లోని భారతీయులు కూడా అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల ఆదేశాలను పాటించాలని తాజా అడ్వైజరీ పేర్కొంది. ఆయా దేశాల్లోని భారతీయులు వెంటనే భారత రాయబార కార్యాలయ వెబ్‌సైట్‌లలో లేదా హీూణూణ పోర్టల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం కావాలి డీఈవో ఏ. రమేష్ కుమార్





వాస్తవ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): విద్యార్థులు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా తీసుకుని పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి పాఠశాలల గదులు, ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. చెత్తను తొలగించి పాఠశాలలోని ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పితే భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పారిశుధ్య సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని చెప్పారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో వేయాలని విద్యార్థులకు సూచించారు. గాంధీజీ చెప్పిన పరిశుభ్రత సూత్రాలను ప్రతి విద్యార్థి జీవితంలో పాటించాలని ఆయన తెలిపారు.

ఎవరైనా రోడ్డుపై లేదా పాఠశాల ప్రాంగణంలో చెత్త వేస్తే దానిని తీసి సరైన ప్రదేశంలో వేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని చెప్పారు. అలాగే మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాలకు పాఠశాలలలో సేకరించిన చెత్తను తరలించేలా ప్రతి ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని డీఈఓ సూచించారు. పాఠశాలలలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజుల చెల్లింపు పేరుతో హాల్ టికెట్లను ఆపటం సరికాదు

## భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు

వాస్తవ తెలంగాణ :జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : ఫీజుల చెల్లింపు పేరుతో హాల్ టికెట్లను ఆపటం సరికాదని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ..ఈ నెల మార్చి 14,వ తేదీ నుండి ప్రారంభమయ్యే 10,వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించేవని, విద్యార్థి తానుపడిన కష్టానికి ఫలితాన్నిచ్చేవని పేర్కొన్నారు. ఈ పరీక్షలు మొదటి సారిగా బోర్డు ద్వారా జరిగే పరీక్షలు కాబట్టి సహజంగానే విద్యార్థికి తల్లిదండ్రులకు కూడా ఆందోళన ఉంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫీజులు చెల్లించలేదనే కారణంతో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల హాల్ టికెట్లను ఇవ్వటానికి నిరాకరించడం సరైనది కాదని అన్నారు. ఒకవేళ స్కూల్ యాజమాన్యం హాల్ టికెట్ ఇవ్వకపోయినా విద్యార్థి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వం యొక్క అధికారిక వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని, అంతేకాకుండా ప్రభుత్వం ఇచ్చిన వాట్సాప్ నెంబర్ కు మెసేజ్ చేయడం ద్వారా కూడా హాల్ టికెట్ ను పొందవచ్చని తెలిపారు. విద్యార్థికి ఈ అవకాశం ఉన్నప్పటికీ తాను చదివిన స్కూల్ నుంచే హాల్ టికెట్ తీసుకోవాలని భావిస్తాడు కాబట్టి, విద్యార్థులను తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల చెల్లింపును కారణంగా చూపి హాల్ టికెట్లను ఇవ్వకుండా నిరాకరించడం సరికాదని అన్నారు. ప్రతి విద్యార్థికి ఆయా స్కూల్ యజమాన్యాలు వారి వారి హాల్ టికెట్లను అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో భారత్ సురక్ష సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, కౌన్సిలర్ అరవ లక్ష్మి, నాయకులు చిట్ల గంగాధర్, నరేందుల శ్రీనివాస్, గ్యాదాసు భూమన్న, బాసెట్టి దుబ్బరాజం, చిలుక రాజన్న, వేముల దేవరాజం తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**ప్రభుత్వ పథకాలను వివరించడమే లక్ష్యం**
**99రోజుల యాక్షన్ ప్లాన్‌కు ప్రత్యేక లోగో**
**డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ**




వాస్తవ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వం మూడో సారి ప్రజల్లోకి వెళుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు గ్రామ సభల నిర్వహణకు మరోమారు సిద్ధమవుతోందని, టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట చేపటనున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శనివారం నాగర్కర్నూల్ జిల్లాఅచ్చంపేట పట్టణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ ష్షన్ మెంబర్లు, మున్సిపాలిటీ అధికారులు, నాయకులు, కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణాల్లో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రాధాన్యత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



వాస్తవ తెలంగాణ:అచ్చంపేట (మార్చి 7): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారంఅచ్చంపేట మున్సిపాలిటీలోని మొదటి వార్డులో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పర్యటించి పరిశుభ్రత పనులు చేపట్టారు.పట్టణాల్లో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రధానంగా ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరు కూడా పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో పరిశుభ్రత ఉంచుకోవడం ఎంతో ముఖ్యం అని గుర్తు చేశారు. పట్టణంలోని ఆయా వార్డులలో కౌన్సిలర్ అధికారులు పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవడం కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరి శంకర్, మున్సిపల్ కమిషనర్ మురళి, మున్సిపల్ అధికారులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, స్థానిక నాయకులు , కార్యకర్తలు,అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలి

**నాచుపెల్లి జడ్పీ హెచ్ఎస్ ను సందర్శించిన కలెక్టర్ సత్యప్రసాద్**
**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం**

వాస్తవ తెలంగాణ :జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. శనివారం రోజున కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు తదితర అంశాలను సమీక్షించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు మరియు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికలపై అక్కడి స్పెషల్ ఆఫీసర్లు మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠ్యంశాల్లోని పలు ప్రశ్నలు అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని ప్రోత్సహించారు. చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం, వసతి సదుపాయాలపై నేరుగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, డిపివో మదన్ మోహన్, ఎంపిడివో స్వరూప రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తప్పుడు సమాచారంతోనే ఎంపీ అరవింద్ నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడు


## అరవింద్ మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా
## కేంద్రీయ విద్యాలయ స్థలం కోసం చేసిన కృషికి ఆధారాలున్నాయి
## అభివృద్ధి పనులకు కేంద్ర నిధులు ఎందుకు మంజూరు కాలేదు..
## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్


వాస్తవ తెలంగాణ: జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : తప్పుడు సమాచారంతోనే ఎంపీ అరవింద్ నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడని, అరవింద్ మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రికి చదువు లేదని, ఏమి తెలియదని విమర్శించిన ఎంపీ అరవింద్ కు ప్రధాన మంత్రి ఎంత వరకు చదివారో తెలియదా అని ప్రశ్నించారు. మాట్లాడితే ట్యాక్స్ లేదు కాబట్టి ఏది మాట్లాడినా ప్రజలు ఒప్పుకోరని అన్నారు. కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో నేను చేసిన ప్రతి పనికి పూర్తి ఆధారాలు ఉన్నాయని, అవి ప్రజలకు తెలుసన్నారు. జాతీయ రహదారిలో అనంతారం బ్రిడ్జి, రాయికల్ - సింగరావు పెట్ బ్రిడ్జి విషయంలో నిధులు ఇంకా ఎందుకు మంజూరు చేయటం లేదని ప్రశ్నించారు. ఆర్టికల్ 275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు కేంద్ర మంత్రిని కలిసి కోరినా మంజూరు చేయలేదని పేర్కొన్నారు. జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపీ అరవింద్ చిన్న చూపు చూస్తున్నారని, అందువల్లనే నవోదయ పాఠశాలను కోరుట్లకు కేటాయించారన్నారు. కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎంపీ అరవింద్ కేంద్రీయ విద్యాలయం విషయంలో ఎమ్మెల్యే సంజయ్ కాలయాపన చేస్తున్నారని విమర్శించారని, నన్ను పనిగట్టుకొని బద్నాం చేయాలనీ, ఈర్ష్యతో కూడిన మాటలు మాట్లాడటం, నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారని, ఆది వారికి, వారి అనుచరులకు నచ్చక, కావాలని నాపై పచ్చి అబద్ధాలు మాట్లాడడాన్నీ పూర్తిగా ఖండిస్తున్నానన్నారు. జగిత్యాల అభివృద్ధి పనులతో నేను సమాధానం చెప్తానని, ఎప్పుడూ ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శించడం నా నైజం కాదని స్పష్టం చేశారు. ట్యాక్స్ లేని మాటలు ఎవరు ఏదైనా మాట్లాడవచ్చు. జగిత్యాల పట్టణం అభివృద్ధి నా ప్రధాన ఎజెండా అని అన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గత ఏడాది నవంబర్ 2025 లో కేంద్రీయ విద్యాలయం స్థలం కోసం లేఖ రాయడం జరిగిందని, మంత్రి ఎండార్స్ చేసిన పత్రాలు సైతం వాట్సాప్ కూడా చేస్తానని, ఎలాంటి ఫోర్జరీ లేదు.. అవసరమైతే ఫోరెన్సిక్ ల్యాబ్ కు కు పంపవచ్చన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కేంద్రీయ విద్యాలయం మినీ స్టేడియంకు స్థలం ఇవ్వాలని జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రికి సైతం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. కొన్ని సార్లు పనుల్లో జాప్యం జరుగుతుంది, అంత మాత్రాన వ్యక్తి కేంద్రంగా విమర్శ చేయడం తగదన్నారు. ఎంపీ అరవింద్ మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నన్నారు. కేంద్రీయ విద్యాలయం విషయంలో నేను చేసిన ప్రతి పని పూర్తి ఆధారాలతో ఉన్నాయని, సోషల్ మీడియా యుగంలో ఎది దాచాలన్నా ఏదీ దాగదు అన్నారు. చల్గల్ వాళంతరిలో దాదాపు ఇంకా 80 ఎకరాలు భూమి ఉందని, ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి టెండర్ ప్రక్రియ పూర్తి అయి, కాంట్రాక్టర్ కూడా రెడీగా ఉన్నాడని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం



టెండర్, కాంట్రాక్ట్ గురించి తనకు సమాచారం లేదు ఎవరో తెలియదు. సిద్ధంగా ఉన్న ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి స్థలం విషయంలో కొంత ఆలస్యంతో విద్య సంస్థల ఏర్పాటు కోసం విద్యార్థుల విద్య కోసం నిరంతరం పని చేస్తున్నాన్నారు. కేంద్రీయ విద్యాలయం నుండి కలెక్టర్ దృష్టికి స్థలం విషయం రాగా, ఆర్డీవో చల్గల్ వాలాంతరి స్థలం మ్యాప్ తో సహా సర్వే చేసి 05 ఎకరాలు పంపడం జరిగిందన్నారు. మంత్రులను ముఖ్యమంత్రిని స్థలం విషయంలో పలుమార్లు కోరడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారని తెలిపారు. కొంత ఆలస్యం అవడం సహజం అన్నారు. ఆర్టికల్ 275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు కేంద్ర మంత్రిని గతంలో కోరగా, ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదన్నారు. జగదల్ పూర్ నిజామాబాద్ జాతీయ రహదారి అనంతారం బ్రిడ్జి, రాయికల్ సింగరావు పెట్ బ్రిడ్జి విషయంలో నిధులు మంజూరు చేయాలని ఎంపీని కోరగా, నిధుల మంజూరుకు జాప్యం ఎందుకు చేస్తున్నారని అన్నారు. కలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అని అంతేకాని విమర్శలు చేయటం సరికాదన్నారు. జగిత్యాల నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు మీ వంతుగా కేంద్రం నుండి నిధులు మంజూరు కోసం ఎంపీ కృషి చేయాలన్నారు. కేంద్రీయ విద్యాలయం విషయంలో రాజకీయాలు చేయడం బాధాకరం అన్నారు. అన్ని వర్గాల వారు కలిసి నన్ను గెలిపించారని, సేవా కోసమే ప్రజలలోకి వచ్చానని పేర్కొన్నారు. వ్యక్తి గత దూషణలు రాజకీయాలకు మంచిది కాదన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బొగ శ్రావణి బిఆర్ఎస్ ఛైర్మెన్ గా ఉండి 06 నెలలు ఎంపీతో చర్చలు జరిపి, బీజేపీలో చేరారని ఎంపీ గారే అన్నారని తెలిపారు. ప్లాన్ ప్రకారమే నాపై వ్యక్తిగత దూషణలు మాజీ ఛైర్మెన్ చేశారని నేడు తెలిసిందన్నారు. వారి అనుచరుల కోసమే తప్పుడు సమాచారంతో నాపై ఎంపీ విమర్శలు చేస్తున్నారని అన్నారు. జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపీ చిన్న చూపు చూస్తున్నారని, అందువల్లనే నవోదయను కోరుట్లకు కేటాయించారా అని ప్రశ్నించారు. చల్గల్ స్థలం జాప్యం కావడంతో ప్రజలకు, విద్యార్థులకు రైతులకు ఉపయోగంగా ఉన్న అంతర్గం అంబారీ పెట్, నూకపల్లి తదితర స్థలాన్ని నేను సూచించడం జరిగిందన్నారు. గ్రూప్ రాజకీయాలను నేను ప్రోత్సహించనని, అన్ని పార్టీల నాయకులు, సొంత పార్టీ గ్రూప్ నాయకులు సైతం ప్రజల ఆమోదం ఉన్న వారినే టార్గెట్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రికి చదువు లేదని ఏమి తెలియదని విమర్శించిన ఎంపీ ప్రధాన మంత్రి ఎంత వరకు చదివారో చెప్పాలన్నారు. మోడిని చాయ్ వాలా అని పిలిస్తే కానీ అలా పిలుస్తామా మేము హుందాగా ఉంటాం అని ఎంపీ అరవింద్ ను ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, అనంతరం మన ప్రాంత అభివృద్ధి పై దృష్టి సారించాలని, అభివృద్ధి విషయంలో కేంద్ర నిధులు అవసరమైతే ఎంపీతో కలిసి పనిచేస్తా అనిరాజకీయాల్లు ఆదర్శంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ పర్వీన్ మున్నా, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, టీపీసీసీ ఎన్నారై సెల్ చాంద్, నాయకులు గట్టు సతీష్, క్యాదసు నాగయ్య, బాలే శంకర్, తోట మల్లికార్జున్, అహమ్మద్, చందా పృథ్వీ, బద్దం జగన్ మోహన్ రెడ్డి, బోడ్ల రాజు, కొలగాని సత్యం, మ్యానపురి మహేష్, కయ్యుం, కుసరి అనిల్, కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్, సాయి కిరణ్, ఏనుగుల రాజు, శ్రీనివాస్, శ్రీరామ్ భిక్షపతి, రామకృష్ణ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమం






వాస్తవ తెలంగాణ: కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7:కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల వయస్సు గల బాలికల కోసం హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాకార్యక్రమంప్రారంభించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని ఆదివారం (08-03-2026) నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కామారెడ్డి మరియు ఏరియా ఆసుపత్రి బాన్సువాడ లో ప్రారంభించనున్నారు.హ్యూమన్ పాపిలోమా వైరస్ ( హెచ్ పి వి ) వల్ల కలిగే గర్భాశయ గర్భద్వార క్యాన్సర్ (సర్వ్యాకల్ కాన్సర్) నివారణ కోసం భారత ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఈ టీకా కార్యక్రమం అమలు చేయబడుతోంది. ఇవ్వబడుతున్న హెచ్ పి వి టీకా సురక్షితమైనది మరియు శాస్త్రీయంగా నిరూపితమైనది.ఈ టీకా 14 సంవత్సరాల వయసు కలిగి ఉండి 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలకు (14వ పుట్టినరోజు జరుపుకొని 15వ పుట్టినరోజు జరుపుకోని బాలికలు) ఇవ్వబడుతుంది. అర్హత గల బాలికలకు ఒక్క డోస్ (సింగల్ డోస్) టీకా ఇవ్వబడుతుంది.టీకాలు ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు సంబంధిత ఆరోగ్య కేంద్రాలలో ఇవ్వబడతాయి.టీకా తీసుకోవడానికి వచ్చే బాలికలు తండ్రి లేదా సంరక్షకుడితో రావాలి. అలాగే వయస్సు నిర్ధారణ పత్రం (ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే పత్రం) తీసుకురావాలి. టీకా వివరాలు యూ -విన్ ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయబడే కారణంగా ఓటీపీ పొందేందుకు మొబైల్ ఫోన్ ఉండాలి. బాలికలు ఖాళీ కడుపుతో రాకూడదు. టీకా కోసం ముందస్తుగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి లేదా యూ-విన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంది.ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కామారెడ్డి మరియు ఏరియా ఆసుపత్రి బాన్సువాడ లో ప్రారంభమవుతుంది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (ఫక్స్) కూడా ఈ టీకా అందుబాటులోకితీసుకురానున్నారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. డి. రవీందర్ గౌడ్, ఎంబీబీఎస్, ఎండీ తల్లిదండ్రులు మరియు సంరక్షకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అర్హత గల బాలికలకు హెచ్ పి వి టీకా వేయించాలన్నారు.డా. డి. రవీందర్ గౌడ్, ఎంబీబీఎస్ , ఎండీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారికామారెడ్డి జిల్లా.

# ఇందిరమ్మ ఇల్లు పథకం సొంత ఇంటి కలలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



వాస్తవ తెలంగాణ:బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 07: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలో గల బీసీ కాలనీ లో శనివారం రోజు దర్శనం గోదావరి ఇందిరమ్మా ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం లో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి ఇల్లు అనేది ఒక తీరని కల అలాంటి కలను ఇందిరమ్మ ఇల్లు పథకంతో నెరవేరుస్తూ పేద ప్రజల కుటుంబాలలో సంతోషాలను నింపుతు అభివృద్ధి దేయంగా ముందుకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,గత పదిహేళ్లలో పేదవాడి ఇల్లు కల గానే మిగిలింది. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు రూపంలో ఆ కల నిజమైనప్పుడు ఆనందభాష్పాలతో సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్న తీరు రేవంత్ రెడ్డి నాయకత్వ అభివృద్ధి ని తెలుపుతుంది, రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇల్లు కలిగి ఉండాలని ఏప్రిల్ లో రెండో విడత ప్రారంభం కానున్నది ఇ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, వేల్పూర్ గ్రామ అధ్యక్షులు మల్లేష్, మండల ఉప అధ్యక్షులు నరేందర్,సాయంపేట సర్పంచ్ నవీన్, కుకునూర్ ఉప సర్పంచ్ నవీన్, వాడి సర్పంచ్ ప్రశాంత్, వేల్పూర్ ఇందిరా కమిటీ సభ్యులు రమణ, రాజేందర్, రాజేశ్వర్, లహరి, లావణ్య,కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ రవి, మండల మహిళా అధ్యక్షులు స్వరూప ఇంద్ర గౌడ్ వేల్పూర్ కాంగ్రెస్ నాయకులు మధు, నరేష్, సతీష్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు విధి కాదు.. మన నిర్లక్ష్య ఫలితమే

వాస్తవ తెలంగాణ:కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7: బాన్సువాడ డీఎస్పీ శ్రీ బి. విట్టల్ రెడ్డి వెల్లడి రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల ప్రకారం కామారెడ్డి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఆరైవ్--ఆలైవ్' (అర్రివ్ అలీవ్ - 2026) రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా, ఈరోజు బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాన్సువాడ డీఎస్పీ బి. విటల్ రెడ్డి ఆధ్వర్యంలో, బిచ్కుంద సీఐ మరియు బిచ్కుంద ఎస్సై గుండెల రాజు గార్ల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ బోధన్ వారు తమ పూర్తి సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా బాన్సువాడ డీఎస్పీ బి. విట్టల్ రెడ్డిగారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు అనేవి విధి రాత కాదని, అవి కేవలం మన నిర్లక్ష్యం వల్ల కలిగే ఫలితాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉంటుందని, ప్రమాదాలు కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా కుంగదీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా భావించి పాటించినప్పుడే సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యంగా



డ్రైవర్ల ఆరోగ్యానికి సంబంధించి డీఎస్పీ కీలక సూచనలు చేశారు. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాలను నడిపే డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చే బాధ్యత డ్రైవర్లపైనే ఉందని, చూపు సమస్యలతో వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అందువల్ల డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో సుమారు 120 మంది ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని అవగాహన కల్పించారు. అతివేగం, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్ మరియు డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడటం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద పోలీస్ సిబ్బందితో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వైద్య బృందం మరియు పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, బిచ్కుంద ఎస్హెచ్ఓ జి. రాజు, పోలీసు సిబ్బంది మరియు సుమారు 120 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించిన

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వాస్తవ తెలంగాణ: కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7: కామారెడ్డి మండలంచిన్నమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భిక్కనూర్ లక్ష్మీ, చిట్యాల రాజమణిలకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు , వస్త్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కతో ఫోన్ ద్వారా మాట్లాడించి, లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర సమయంలో కూలిపోయిన ఇళ్లను చూసి చలించిపోయి. అధికారంలోకి రాగానే ఇళ్లను



నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీనినిలబెట్టుకున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, గ్రామ సర్పంచ్ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక చీకటి అధ్యాయం మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** మెదక్: భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ కాలం ఒక చీకటి అధ్యాయంగా నిలిచిందని మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ మహేందర్ పేర్కొన్నారు. ఆ సమయంలో రాజ్యాంగ సంస్థల పనితీరు దెబ్బతిని, పౌరుల ప్రాథమిక హక్కులు నిలిపివేయబడటం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడం, ప్రతిపక్ష నాయకులు మరియు ప్రభుత్వ వ్యతిరేకులను జైళ్లలో నిర్బంధించడం వంటి అనేక ప్రజావ్యతిరేక చర్యలు చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు.వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -- 2026 కార్యక్రమంలో భాగంగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలం భారత ప్రజాస్వామ్యానికి ఎన్నో పాఠాలు నేర్పిందని, భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ప్రజలు ముఖ్యంగా యువత చైతన్యవంతంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్లమెంటరీ విధానాలపై యువతకు స్పష్టమైన అవగాహన ఉండాలని, దేశాభివృద్ధిలో యువత చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో యువత కీలక పాత్ర పోషించగలరని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో భాగంగా "ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు -- భారత ప్రజాస్వామ్యానికి నేర్చుకున్న పాఠాలు" అనే అంశంపై నిర్వహించిన పోటీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మెదక్ జిల్లాలోని వివిధ విద్యాసంస్థల నుంచి మొత్తం 289 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, అందులో 106 మంది విద్యార్థులు హాజరయ్యారు.విద్యార్థుల విషయపరిజ్ఞానం, భాషా ప్రావీణ్యం, ప్రదర్శన నైపుణ్యాలను ఆధారంగా చేసుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. హుస్సేన్ తెలిపారు. రాష్ట్రస్థాయి


**పోటీలకు ఎంపికైన విద్యార్థులు:**

1. పూనమ్ రాజ్ పురోహిత్ -- ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ 2. బి. సన్నిత్ రెడ్డి -- సెయింట్ పీటర్ ఇంజనీరింగ్ కాలేజ్ 3. నివేదిత పి.ఎన్. -- ఇగ్నో 4. యం. రవళి -- TGSRDC (జె), రామాయంపేట 5. బి. మధు -- ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ ఈ కార్యక్రమానికి కళాశాల యన్. యస్. యస్. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ వి. మురళీ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర, సిద్దిపేట ప్రతినిధి . కిరణ్ కుమార్ పరిశీలకుడిగా హాజరయ్యారు. తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన డాక్టర్ అంజయ్య, డాక్టర్ సబిత, యూత్ ఐకాన్ సాయిరాం, డాక్టర్ రోహిత్ కుమార్ పాండే, డాక్టర్ సౌజన్యలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీలత,వెంకటేశ్వర్లు ఆధ్యాపక బృందం సభ్యులు బి. శ్రీనివాస్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ రమణ కుమార్, డాక్టర్ వేణుగోపాల్ రావు, రఫిక్, భరత్, అంజయ్యతో పాటు వివిధ కళాశాలల ప్రోగ్రామ్ ఆఫీసర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా యువతలో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించడంతో పాటు దేశాభివృద్ధిలో వారి పాత్రను గుర్తుచేసేలా చర్చలు, ప్రసంగాలు నిర్వహించడం విశేషంగా నిలిచింది.

# వినియోగదారుడికి చుక్కలు చూపిస్తున్న వైబ్రెంట్ కుషాయిగూడ ఏంజి షోరూం

## ఎం జీ వెబ్రెయింట్ ఈవి వెహికిల్.. తో ప్రమాదం..
## సుఖప్రాయాణమా,ప్రమాదమా.. అయోమయం లో ప్రయాణికులు.
## ఎం జీ షోరూం.. వ్యవహారం..






**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** లక్షల రూపాయలు పోసి కారు కొంటే.. అది సౌకర్యాన్ని ఇవ్వాల్సింది పోయి సదరు వినియోగదారుడికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కుషాయిగూడలోని వైబ్రెంట్ ( ఎం జి వైబ్రెంట్)షోరూం యాజమాన్యం మరియు సిబ్బంది నిర్లక్ష్యపు తీరుపై ఒక బాధితుడు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అసలేం జరిగిందంటే:**బాధితుడు ఎంతో ఆశతో ఎం జీ సంస్థకు చెందిన నూతన మోడల్ విండ్సర్ ఇవి కారును కొనుగోలు చేశారు. అయితే, కారు కొన్న కొద్ది రోజుల్లోనే అందులో సడెన్ బ్రేక్ మరియు తీవ్రమైన సాంకేతిక లోపాలు తలెత్తాయి. కారు నడపలేని స్థితికి చేరుకోవడంతో, బాధితుడు సదరు కారును కుషాయిగూడలోని వైబ్రెంట్ ( ఎం జీ)షోరూమ్‌కు తీసుకువచ్చారు.

**షోరూం నిర్లక్ష్యం:**కారును షోరూమ్‌కు అప్పగించి 15 రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు కారులోని లోపాన్ని సరిచేయలేదు. కారు ఎప్పుడు రిపేర్ అవుతుందని అడిగితే.. షోరూం సిబ్బంది బాధ్యతారాహిత్యంగా సమాధానం చెబుతున్నారని, కనీసం కారు పరిస్థితి గురించి కూడా సమాచారం ఇవ్వడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజులుగా కారు లేకపోవడంతో తన దైనందిన పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోందని, మానసిక వేదనకు గురవుతున్నానని ఆయన తెలిపారు.

**న్యాయం చేయాలంటూ డిమాండ్:**"లక్షలు పెట్టి కారు కొంటే కనీస సర్వీస్ కూడా అందించడం లేదు. షోరూం యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నా కారును వెంటనే బాగు చేయాలి లేదా నాకు న్యాయం చేయాలి" అని బాధితుడు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఎంజి మోటార్స్ సంస్థ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు

**మహిళల భద్రత, గౌరవం కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది**

**మహిళల భద్రత కోసం జిల్లా భరోసా సెంటర్, షి టీం బృందహాల సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ.. పరితోష్ పంకజ్ ఐపిఎస్**




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ //** సంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం కోసం జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని, మహిళలపై జరిగే నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే మీకు జరిగిన నేరం తిరిగి పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా భరోసా సెంటర్ మరియు షీ-టీమ్స్ ద్వారా మహిళల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. పోక్సో మరియు అత్యాచార కేసులలో సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ ద్వారా బాధితులకు తక్షణ సహాయం అందిస్తూ కౌన్సిలింగ్, మెడికో--లీగల్ సేవలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ) ద్వారా షెల్టర్ సదుపాయం కల్పించడంతో పాటు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడిచిన సంవత్సర కాలంలో జిల్లాలో నమోదైన 281 పోక్సో మరియు అత్యాచార కేసులలో బాధితులకు అన్ని రకాల సేవలు అందించడంతో పాటు బాధితులకు లీగల్ సపోర్ట్ అందించి న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించడం ద్వారా 6 మంది నిందితులకు శిక్ష పడేలా చేసినట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను నివారించడానికి మరియు వారిలో అవగాహన పెంపొందించడానికి విద్యాసంస్థలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో డైల్ 100 లేదా జిల్లా షీ-టీం నెంబర్: 8712565672, జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 ను సంప్రదించాలని సూచించారు.

# మహాధర్నాను విజయవంతం చేయండి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 10 వ తేదీన మంగళవారం హైదరాబాద్ టీజీఎస్పీడీసీఎల్ మింట్ కాంపౌండ్ ఆఫీస్ ముందు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై మహా ధర్నా విజయవంతం చేయాలని మెదక్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ గౌడ్, డివిజన్ చైర్మన్ నాగరాజు, కన్వీనర్ పృథ్వి శనివారం పిలుపునిచ్చారు.ఈ మహా ధర్నాకు విజయవంతం చేయాలని రాష్ట్ర టీవీ ఏఈ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహా ధర్నా నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ కన్వర్షన్ చేయడంతో పాటు ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన మహా ధర్నా లో మెదక్ జిల్లాకు చెందిన ప్రతి ఆర్టిజన్ కార్మికుడు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మెదక్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శరత్, శ్రీశైలం చారి, చంద్ర బాను, నర్సింగరావు, మురళి, అశోక్, శ్రీనివాస్ సుధాకర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం ఉన్నత పాఠశాలలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం వచ్చినందుకు గాను ఈ రోజు పాఠశాలలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సి రాములు , ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శారద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సి రాములు మాట్లాడుతూ ఇంట్లో గానీ, పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు, బాలికలకు సముచిత స్థానం, గౌరవం, బాధ్యత ఇచ్చి మహిళా సాధికారత కల్పించాలనే సంకల్పం తో పనిచేస్తున్నాం అని తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ శారద ప్రసంగిస్తూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను మరియు ఇంటరాక్షన్ గర్ల్స్ స్టూడెంట్స్ విత్ రోల్ మోడల్స్ లో భాగంగా బాలికల, మహిళల ఆరోగ్య సంరక్షణ, నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, టీనేజీ వయసు ఆకర్షణ, ఆకర్షణ కి లోనైతే వచ్చే పరిణామాలు,ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పిల్లలకు అర్థం అయ్యే రీతిలో చక్కగా వివరించారు. ఆడ పిల్లలు తమ హక్కుల కోసం ప్రశ్నించాలని, భవిష్యత్తులో ఆర్థిక స్వాతంత్ర్య ము సంపాదించాలి, దానికి విద్య, నైపుణ్యం చాలా అవసరం, ఆ రకంగా మీరు ఎదగాలని, మీ ఆరోగ్యం గురించి ఆలోచించి ప్రభుత్వం రాగి జావా, వారానికి మూడు సార్లు మధ్యాహ్న భోజనం లో కోడి గుడ్లను అందిస్తున్నది. వాటిని ఉపయోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు శ్రీదేవి, సుమతి, మాలోత్ నాయక్,వందన, వరమ్మ, సంధ్యా రాణి, అజీజ్ అహ్మద్, రమా సత్యశ్రీ, సరిత, పద్మ, కమల, గాయత్రీ,సుప్రజ,సంజయ్ రాణీ అర్చన, కౌసల్య, పాఠశాల సిబ్బంది జయ్ మెర్సీ విద్యా వాలంటీర్ స్వప్న శ్రీవిద్య పావని పవిత్ర ఆల్క , పాఠశాల సిబ్బంది లక్ష్మి, సంధ్యా, శోభలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అరవింద్ కుమార్, మాలోత్ నాయక్, రఘు సన్మానించారు.

# వాడో కామాందుడు.. క్లాస్ రూమ్లోనే నన్ను..



**మెదక్ వాస్తవ తెలంగాణ న్యూస్ //**మెదక్ జిల్లా:ఓ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న విద్యార్థినిపై అదే కళాశాలకు చెందిన విద్యార్థి లైంగిక దాడి చేశాడు. అంతేకాక పూర్వవిద్యార్థి అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు. సోమవారం ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపిన మేరకు.. బాచుపల్లి వీఎన్ఆర్ కాలేజీలో నిజాంపేట్ శ్రీనివాస్ నగర్కు చెందిన విద్యారని ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతోంది.ఇదే ఈ కాలేజీలోనే చదువుతున్న ఆశిష్ బాధితురాలికి ఇనస్టా గ్రామ్ పరిచయమయ్యాడు. 2024 నుంచి ప్రేమించాలని ఒత్తిడి చేశాడు. అంతేకాక గత సంవత్సరం కాలేజీలోనే మత్తు చాక్లెట్ ఇచ్చి లైంగిక దాడిచేశాడు. ఇలా పలుపర్యాయాలు దారుణానికి ఒడిగట్టాడు. అయితే ఇదే కాలేజీకి చెందిన పూర్వ విద్యార్థి ప్రవీణ్ను ఆశిష్ పరిచయం చేశాడు. అతను కూడా బాధితురాలిని లైంగికంగా వేధించాడు. దీంతో బాధితురాలు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా కాలేజీ యాజమాన్యం లైంగిక దాడి విషయం తెలుసుకుని అప్పట్లోనే ఆశిష్ తల్లిదండ్రులను పిలిపించి డిక్లరేషన్ రాయించుకున్నట్లు తెలిసింది...

# ఘాట్కేసర్ సర్కిల్ డి సివాణి రెడ్డి అద్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు..



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ కార్యాలయం లో డి సి వాణి రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ఒక ప్రకటన లో డి సి వాణి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ వాణి , యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ త్రిపర్ణ , ఆర్పీలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహిళలకు పలు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగినది .ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. మహిళా పారిశుద్ధ కార్మికులు సునీత,లక్ష్మి,ఎట్టమ్మ మరియు కిష్టమ్మ లను సన్మానించడం జరిగినది.

# మేడ్చల్‌లో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

## రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఈత వనం లో ముస్తాబైన నూతనాలయం. ఈ నెల 6 తేదీ వినాయక పూజలతో మొదలైనాయి. ఆదివారం ఉదయం శుభ ముహూర్తాన ప్రాణ ప్రతిష్ఠ హాజరుకానున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు గౌడ సంఘం నేతలు














**మేడ్చల్, వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** మేడ్చల్ పట్టణంలోని చారిత్రక రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం ఉదయం 09:40 నిమిషాలకు అత్యంత వైభవంగా జరగనుంది. మేడ్చల్ గౌడ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక వేడుకకు సర్వం సిద్ధమైంది. **శాస్త్రోక్తంగా కొనసాగుతున్న పూజలు:**గత రెండు రోజులుగా ఆలయ ఆవరణలో వేద పండితుల ఆధ్వర్యంలో హోమాలు, జలాధివాసం, ధాన్యాధివాసం వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. నేడు (శనివారం) జరిగిన ప్రత్యేక పూజల్లో గౌడ సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నిర్ణయించిన శుభ ముహూర్తానికి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, శిఖర కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం:**ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులను, మున్సిపల్ చైర్మన్లను, కౌన్సిలర్లను గౌడ సంఘం గౌరవపూర్వకంగా ఆహ్వానించింది. రాజకీయాలకు అతీతంగా ఊరుమ్మడి పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

**భారీ అన్నదానం:**విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఎత్తున పందిళ్లు, తాగునీటి సదుపాయం మరియు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గౌడ కుల బాంధవులందరూ మరియు మేడ్చల్ ప్రజలు ఈ వేడుకలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# రెండో రోజు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెంట్లు రెవిన్యూ సిబ్బందితో కలిసి కార్యాలయ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజులో భాగంగా కలెక్టరేట్ లో నిర్వహించిన పరిశుభ్రత ఫైళ్ళ క్రియారెన్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, వేగంగా పూర్తి చేయాలని హితవు పలికారు.మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజులహాకార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తిహాచేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యనుహాపెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెక్షన్ సూపర్ ఇండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్.ను జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ పరిశీలించారు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ , ఎలక్షన్ సూపర్డెంట్ గఫర్ , ఎలక్షన్ సిబ్బందితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ ను కలెక్టర్ పరిశీలిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు.



# 8వ కేంద్ర వేతన సంఘంపై ఉద్యోగ సంఘాల సమావేశం

## సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ జనరల్ సెక్రెటరీ పి. పరశురాం

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ బోయిన్‌పల్లి,** .ఎంఈఎస్ ఎంప్లాయీస్ యూనియన్ మూడ్ ఫోర్డ్ (తెలంగాణ ఒ ఆంధ్రప్రదేశ్) జనరల్ సెక్రెటరీ పి. పరశురాం ఆధ్వర్యంలో శనివారం 8వ కేంద్ర వేతన సంఘానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై ఉద్యోగ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లకు ప్రయోజనం కలిగే విధంగా పలు కీలక అంశాలను అజెండాగా తీసుకుని విస్తృతంగా చర్చించారు.సమావేశంలో ప్రధానంగా 8వ కేంద్ర వేతన సంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్, గత పే కమిషన్ల చరిత్ర, 8వ పే కమిషన్‌కు ప్రతిపాదించాల్సిన ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్, కనీస వేతనం వంటి అంశాలపై చర్చించారు. అదేవిధంగా 2016 సంవత్సరం నుండి 7వ పే కమిషన్ ప్రకారం ఎంఈఎస్ ఇండస్ట్రియల్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డ్రెస్సు అలవెన్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇక 8వ పే కమిషన్‌లో ఉద్యోగులకు ఇవ్వాల్సిన వివిధ అలవెన్సులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, ఉద్యోగులకు మధ్యంతర ఉపశమనం (ఇంటిరిమ్ రిలీఫ్) ఇవ్వాలని సమావేశంలో ప్రతిపాదించారు. అలాగే డియర్‌నెస్ అలవెన్స్‌లో 50 శాతం విలీనం చేయడం, ఎంఏసిపి (ఎం ఏ సి పి) లోపాలను సరిదిద్దడం, కరోనా కాలంలో నిలిపివేసిన 18 నెలల డీఏ బకాయిలను విడుదల చేయడం వంటి అంశాలను కూడా




చర్చించారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 12 సంవత్సరాల తర్వాత కమ్యూటేషన్ పునరుద్ధరించాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. అలాగే కోర్టు ఆదేశాలను సమాన పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగులందరికీ అమలు చేయాలని సూచించారు. సీజీఈఐఎస్ (సి జి ఈ ఐ ఎస్) నెలవారీ చందాను ప్రస్తుతం ఉన్న రూ.30 నుండి రూ.3000 వరకు పెంచడం, అలాగే వార్షిక వేతన పెరుగుదలను ప్రస్తుతం ఉన్న 3 శాతం నుండి 8 శాతానికి పెంచాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పై అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. 8వ కేంద్ర వేతన సంఘం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి రక్షణ మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ( ఎం ఓ డి) మూడవ స్థాయి జేసీఎం సభ్యుడు, యూనియన్ జనరల్ సెక్రటరీ పి. పరశురాం అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం. విజయ్ కుమార్ యాదవ్, సీజీఈయూ వర్కింగ్ కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు హాజరయ్యారు. అలాగే వివిధ ప్రాంతాల ఏరియా సెక్రటరీలు, యూనియన్ క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.ఈ సూచనలు అమలు చేస్తే దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఎంతో మేలు జరుగుతుందని నాయకులు తెలిపారు. ఉద్యోగుల హక్కులు సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట..!

## మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మన భగాయత్ లో నేను కార్పొరేటర్ గా ఉన్నప్పుడే కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం, రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లుగా తెలిపారు. అతి త్వరలోనే పనులు సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం కానున్నట్లుగా చెప్పారు. మహిళలకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుమారు 50 శాతం వరకు రిజర్వేషన్లు కల్పించి పరిపాలనలో భాగస్వామ్యం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఇదే కాకుండా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ స్వయం సంవృద్ధిని సాధించాలనే లక్ష్యంతో వారికి అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా చెప్పారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రజితాపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మేకల మధుసూదన్ రెడ్డి,సుజాత రెడ్డి,స్వప్న ,రవళి ,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,స్వాతి రెడ్డి మరియు మహిళలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బోర్ రిపేరింగ్



**వాస్తవ తెలంగాణ:**మార్చి 07 గుమ్మడిదల మండలం పటాన్ చెరువు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ లో వాటర్ ప్రాబ్లమ్ చాలా ఉంది అని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులు మరియు యువకులునయకులుసురేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది. పాఠశాలలో కనీస సౌకర్యాలు అందిచడం మన బాధ్యత కాబట్టి మా సొంత ఖర్చులతో బోరు ప్రేషింగ్ చేయించి గ్రామ పంచాయతీ నిధులతో మోటారు ఇప్పియడం జరిగింది.ఈ కార్యక్రమనికి నల్లవల్లి సర్పంచ్ కోర్వి రాణిసురేష్ తో పాటుముఖ్య అధితిగా ఎంపిడిఓ ఉమాదేవి రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఎర్రోళ్ల పోచయ్య వార్డు సభ్యులు కుమ్మరి ఆంజనేయులు ఎర్రోళ్ల రజనిజితేందర్ బొడ్డు పద్మకృష్ణ ఉపాధ్యాయులు ఇంతియాస్ దిలీప్ గౌడ్ యువకులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి మంత్రి దామోదర రాజనర్సింహ

**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-



ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను అధికారులు సవాల్గా తీసుకొని విజయవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ సభల్లో త్రాగునీరు, సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల, వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి 15 రోజులకు ఒక అంశం పై సమీక్ష నిర్వహిస్తూ కార్యక్రమాలను సమర్ధవంతంగా విజయవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

# నవజ్యోతి హై స్కూల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు

**వాస్తవ తెలంగాణ:**జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని నవజ్యోతి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం విద్యార్థులు, సంరక్షకులకు రంజాన్ మాసం



సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ ముసావీర్, సయ్యద్ ఇద్రిస్, అబ్దుల్ రహీం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం అంకిరోని పల్లి గ్రామానికి చెందిన శాంతి, సేవ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పేద ప్రజల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇండ్లు అని,అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని అన్నారు. లబ్ధిదారురులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ కి లబ్ధిదారులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిని నిర్మించుకున్న లబ్ధిదారున్ని ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు.

# పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ లో ఘనంగా సైన్స్ డ్రామా సర్టిఫికెట్ల ప్రధానోత్సవం



**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ (బాలికల) ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ అధ్యక్షతన సైన్స్ డ్రామా ప్రదర్శించిన విద్యార్థినులకు సర్టిఫికేట్ల ప్రధానోత్సవం, ప్రేరణాత్మక సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి (డీఎస్వో) రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ధరిత్రీ మాత ఆవేదన' అనే సైన్స్ డ్రామా ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించిన విద్యార్థినులను డీఎస్ఓ రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. స్కూల్ అసిస్టెంట్ (బయో–సైన్స్), మెంటర్ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ, "ది బయో సైన్స్ ఫోర్స్ – దునియా బదలేగీ" లక్ష్యం విద్యార్థినుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమేనని పేర్కొన్నారు. సైన్స్ డ్రామాలో అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు ఆయేషా సిద్దిఖా, హనియా మునజ్జా, ఫాతిమా సుల్తానా, అమ్రా మహ్వేష్, అదీబా బేగం, జవేరియా మహమూద్ అలీ, షిఫా ఫాతిమా, ఆఫియా సిద్దిఖా, సిమ్రా మహీన్, సుమేరా మహీన్ లకు జిల్లా సైన్స్ అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు సేవలను గుర్తుచేసుకున్నారు. హెడ్ గర్ల్ ఆయేషా సిద్దిఖా తెలుగులో ప్రసంగించి అందరినీ ఆకట్టుకోగా, అదీబా బేగం, మదిహా నాజ్, అఫ్షా ఫిర్దౌస్ తమ ప్రసంగాల ద్వారా సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు 08 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : కోరుట్ల మండలంలోని అర్బన్, రూరల్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలల విద్యార్థుల కోసం తెలంగాణ విద్యాశాఖ ఈ సంవత్సరం నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం 08 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈవో గంగుల నరేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు మార్చి 14 నుండి ప్రారంభమై ఏప్రిల్ 13 వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 01,684 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. 08 పరీక్ష కేంద్రాలకు గాను 08 మంది చీఫ్ సూపర్డెంట్లు, 08 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, ఇద్దరూ వెహికల్ ఇన్చార్జిలను, ఇద్దరు కస్టోడియన్స్ ను పోలీస్ స్టేషన్లో ప్రశ్నా పత్రాలు పేపర్లు భద్రపరుచుటకు నియమించడం జరిగిందన్నారు. 08 పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఫర్నిచర్, ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లు మూత్రశాలలు వంటి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. సిఎస్, డిఓల వివరాలు పట్టికలో ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

# కొడిమ్యాల మండలంలో అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్

**వాస్తవ తెలంగాణ:**జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం, ధమ్మాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రం, ధమ్మాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులు, గ్రామపంచాయతీ భవనం, ఆంగన్వాడీ కేంద్ర భవనం తదితర అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుతూ సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపిడివో, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశల పోరాటానికి టీఎస్ యూటీఎఫ్ సిద్ధం

ఖమ్మం, మార్చి 07 **వాస్తవ తెలంగాణ:**కేజీబీవీ, యూఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర కమిటీ పలుపుమేరకు మూడు దశల పోరాట కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు దీనికి ఉద్యోగులు సిద్ధం కావాలని టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడు రాయబారపు రమేశ్, ప్రధాన కార్యదర్శి బియ్యని క్రిష్ణయ్య శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ), పట్టణ గురుకులాల్లో (యూఆర్ఎన్) బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైకరికి నిరసనగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని అన్నారు. వీటి సమస్యలు దీర్ఘ కాలంగా పరిష్కారం కాకుండా ఉండిపోతున్నాయని, రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు




సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారుల ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చలేదని గత సంవత్సరంలో 29రోజుల పాటు సమ్మె చేసిన సందర్భంలో ఉప ముఖ్యమంత్రితో జరిగిన చర్చలలో అంగీకరించిన అంశాలు కూడా అమలు కాలేదని అర్నారు. ఈ సమస్యల సాధనలో భాగంగా ఈ నెల 9న మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని పేర్కొన్నారు. ఇదే నెలలో 16న జిల్లా కేంద్రంలో, డివిజన్ కేంద్రాల్లో సైతం నిరసన, అప్పటికీ ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ నెల 20 చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

# మహిళల శక్తి సమాజ ప్రగతికి ఆధారం

**వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి**

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



**వాస్తవ తెలంగాణ:** మార్చి 07 గుమ్మడిదల మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ కమిషనర్ దశరత్ మహిళా కౌన్సిలర్లు అధికారులు సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో ప్రధాన శక్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడ ంలోనే కాదు, ప్రజా పరిపాలనలోనూ మహిళల పాత్ర విస్తృతమవు తోందని తెలిపారు. విద్య ఉపాధి పరిపాలన సేవా రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని వెల్లడించారు.మహిళలకు సమాన హక్కులు, భద్రత, ఆర్థిక స్వావలంబన కల్పించడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపాలిటీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు ఉద్యోగులు సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు పొన్నాల ప్రమీల చప్పటి పద్మ, మద్ది సోనీ ఆకుల మాధవి సారెడ్డి గారి పద్మ గిద్దె విజయలక్ష్మి, తుపాకుల రాధిక అభిశెట్టి రాజశేఖర్ కత్తుల రమేష్ మాజీ సభ్యురాలు లలిత నాయకులు మంద భాస్కర్ రెడ్డి మహిళా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

**మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో అత్యున్న స్థాయికి ఎదగాలి**

**జిన్నారం మున్సిపల్ చైర్మన్ నాకీర్తి జనార్ధన్**

**వాస్తవ తెలంగాణ:** మార్చి 07 జిన్నారం మున్సిపాలిటీ పటాన్ చెరువు



ప్రతినిధి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ మరియు కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది సమావేశంలో మహిళల పట్ల సమాజంలో గౌరవం అన్ని రంగాల్లో రాణించాలని నాయకులు మాట్లాడి మహిళలను సన్మానించి వారిని గౌరవించడం జరిగింది కార్యక్రమంలో చైర్మన్ వైస్ చైర్మన్ మహిళ కౌన్సిలర్లు మహిళ ఉద్యోగులు మున్సిపల్ వర్కర్లు డ్వాక్రా మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# శిరసనగండ్ల జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే


**వాస్తవ తెలంగాణ:**నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండల పరిధి



లోని సిర్సనగండ్లలోని ఆయోధ్యనగర్ (గుట్ట)పై పుణ్య క్షేత్రంగా వెలసిన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవా లు / జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాటుచేసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో దేవాలయ చైర్మన్ రామా శర్మ, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, డీఎస్పీ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, నరసింహారెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, అన్ని శాఖల ఏ ఈ.లు ఎస్సై, సిఐ దేవాదాయ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా గ్రీటింగ్స్ తయారుచేసిన చిన్న పిల్లలు







**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): నేడు ఆదివారం మహిళా దినోత్సవ సందర్భంగా అమ్మకు మహిళదినోత్సవ శుభాకాంక్షలు తెలిపేందుకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులు. ఆదివారం జరుపుకునే ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వయంగా గ్రీటింగ్ కార్డును తయారుచేసారు. ఈ గ్రీటింగ్ కార్డ్స్ ని మహిళా దినోత్సవం రోజు వారి తల్లులకు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసేందుకు. గ్రీటింగ్ కార్డులను స్వయంగా తయారు చేసినటువంటి విద్యార్థులందరినీ ప్రధానోపాధ్యాయులు చందునాయక్ మరియు ఉపాధ్యాయులు. చైతన్య అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఏ సందర్భాన్ని అయినా వారు స్వతహగా గ్రీటింగ్ కార్డ్స్ ను తయారు చేసి శుభాకాంక్షలు తెలియజేసేటటువంటి నైపుణ్యాన్ని వాళ్ళు పొందగలిగారని విద్యార్థులను అభినందించారు.

## పోరుమల్ల ఎంపీపీఎస్ లో ఘనంగా మాతృ పాద పూజోత్సవం



**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించుటకై, సామాజిక విలువల పెంపుకై మేడిపల్లి మండలం పోరుమల్ల ఎంపీ పీఎస్ లో శనివారం అంగరంగ వైభవంగా మాతృ పాద పూజోత్సవం, ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న చిన్నారులచే వారి మాతృమూర్తులకు పాదపూజోత్సవాన్ని శాస్త్రోత్సంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రముఖ నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలపాక సురేందర్, ఉపాధ్యాయురాలు సిహెచ్ జ్యోతి, అనూష, శ్రీజ, విజయలక్ష్మి, సౌమ్య, జెడ్పి హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎలిగేటి కరుణ, వేణు మాధవ్, బైరం హరికిరణ్, బి మల్లేశం, గ్రామ సర్పంచ్ సతీమణి గుయ్య లత, వార్డ్ మెంబర్స్ జి.విజయ, ఓడ్నాల పద్మ, అంగన్వాడీ టీచర్స్, పేరెంట్స్ గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న సర్పంచ్ బిల్లకూరి తిరుపతి

**వాస్తవ తెల ంగాణ** :ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 07 ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా శనివారం జగిత్యాల జిల్లా వెంకటాపూర్ గ్రామములో డ్రైనేజీ క్లినింగ్ మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలలో పాల్గొన్న సర్పంచ్ బిల్లకూరి తిరుపతి ఉప సర్పంచ్ శ్రీనివాస్ ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ బిల్లకూరి తిరుపతి పంచాయతీ కార్యదర్శి పుదారి ప్రసాద్ మరియు గ్రామ ప్రజలు వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది.



## బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి స్వాగతం పలికిన ఐలాపూర్ మాణిక్ యాదవ్



**వాస్తవ తెలంగాణ:** మార్చి 07 పటాన్ చెరువు ప్రతినిధి శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ డివిజన్‌కు చెందిన బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో గౌరవ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన కేటీఆర్ గారికి బిఆర్ ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ హ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళల పురోగతి అంటే సమాజ పురోగతి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల విద్య, ఉపాధి మరియు ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి సమాజంలో తమ ప్రతిభను చాటాలని అన్నారు. అలాగే బిఆర్ ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి తండ్రి అంజయ్య యాదవ్ తొంట అంజయ్య యాదవ్ కుమార్ గౌడ్ జగన్నాథ్ రెడ్డి జగదీష్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ రన్నర్స్ కమ్యూనిటీ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే

**వాస్తవ తెలంగాణ:**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం




నడింపల్లి గ్రామ ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన స్వయం పాలన దినోత్సవంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు, అనంతరం విద్యార్థులకు నూతన సైకిళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విద్య సులభంగా అందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యం డిఇఓ రమేష్ కుమార్

**వాస్తవ తెలంగాణ:**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 7): నేడు ఆదివారం జరుపుకునే అంతర్జాతీయ






మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బిజినపల్లి మండల పరిధిలో విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఇఓ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమని, ముఖ్యంగా విద్యా రంగంలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పడంలో మహిళా ఉపాధ్యాయులు ముందుంటారని డిఇఓ పేర్కొన్నారు. మహిళలు విద్యా రంగంలో మరింత ముందుకు రావాలని, వారి సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థుల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. మండల విద్యాధికారి రఘునాథ్ శర్మ, తపస్ జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, టి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ శర్మ, వివిధ మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం స్థానిక గౌతమ్ హై స్కూల్ ఎన్సీసీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి మూలమని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం, చెత్త డబ్బాలో వేయాలని చెప్పారు. అలాగే ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అలాగే చేతులు తరచుగా కడుక్కోవడం, పరిశుభ్రమైన నీళ్లు తాగడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు పాటించడం ద్వారా అనేక వ్యాధులు నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించేందుకు తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటిస్తామని స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ భారత్ అనే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గౌతమ్ హై స్కూల్ విద్యార్థులు ఆసుపత్రికి విచ్చేసి ఆసుపత్రిలో ఉన్న చెత్త చదరాన్ని ఎన్సీసీ విద్యార్థులు శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత రాణి, ఆర్ఎంఓ డా. వినోద్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డా. రమేష్, శానిటేషన్ సూపర్వైజర్ మర్రి సంతోష్, ఐసిఎన్ సురేందర్, జ్యోతిర్మయి, గౌతమ్ స్కూల్ ప్రెసిడెంట్ ఎంఏ కిజార్, ప్రిన్సిపాల్ గోపి మారసి, క్రిస్టినా, విజయ నాయక్, స్కూల్ విద్యార్థులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపండి.!బాల్య వివాహాల్ని...

18 సం॥లలోపు బాలికలకు
వివాహము చేయడం చట్టరీత్యానేరం
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వాస్తవ తెలంగాణ:** అచ్చంపేట (మార్చి 7): బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టడానికి సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యత వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని కోనేరు స్వచ్ఛంద సేవా సంస్థ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో, లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో బాల్య వివాహ విముక్తి ప్రచార రథయాత్ర శనివారం అచ్చంపేట మండలం పరిధిలోని నడింపల్లి గ్రామంలో రథయాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ "జిల్లాలో ఇప్పటికీ బాల్యవివాహాలు జరుగుతున్నాయని. వీటిని నిర్మూలించడానికి అవగాహన కల్పించడం చాలా అవసరం. స్వచ్ఛంద సంస్థలు ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలు అభినం దనీయం అని అన్నారు. వంద రోజుల బాల్యవివాహ విముక్త క్యాంపెయిన్కు అందరూ సహకరించాలి" అని అన్నారు.గ్రామంలో ఏ ఒక్క బాల్య వివాహ కాకుండా గ్రామపంచాయతీ ద్వారా గ్రామంలో బాల్య వివాహాలు జరగని రహితంగా కృషి చేయాలని అన్నారు. ముందుగా బాల్య వివాహాల రథం డిస్ప్లే బోర్డుపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో . నడింపల్లి గ్రామం సర్పంచ్ పద్మ. మాజి ఎంపీపీ రామనాథం. పాఠశాల ఉపాధ్యాయులు .కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు,ఏరియా కో-ఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్ .శ్రీనివాస్ యాదవ్. మోబిలైజర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సంగెంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో శ్రమదానం

**వాస్తవ తెలంగాణ:**జగిత్యాల ప్రతినిధి, మార్చి 07 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి



ప్రణాళికలో భాగంగా శనివారం కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో ఎంపిడిఓ రామకృష్ణ పాల్గొని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో శ్రమదానం చేస్తూ ప్రతి ఒక్కరూ భాద్యతగా తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మహిళా సంఘ భవన నిర్మాణాన్ని పరిశీలించి ఆయా పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీటి స్వరూప వెంకట్ రావు, ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామ ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఆవిష్కరణ

**వాస్తవ తెలంగాణ:**సూర్యాపేట జిల్లా మార్చి 07.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిటీ ఎలైట్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన సైన్సు ఆవిష్కరన్ విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ ప్రకాష్




రెడ్డి మాట్లాడుతూ సైన్స్ తోనే దేశ ప్రగతి సాధ్యమయితుందని, శాస్త్ర, సాంకేతిక పరికరాలను వినియోగించటం వలన అన్ని రకాల ఉత్పత్తులను పెంచి దేశాన్ని సుసంపన్నంగా మార్చవచ్చని తెలియజేశారు. శాస్త్ర సాంకేతిక అంశాలకు సంబంధించిన విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ నమూనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎలైట్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ వి కిరణ్ కుమార్, సిటీ టాలెంట్ స్కూల్ హెచ్ఎం మురళీధర్, న్యూ విజన్ హై స్కూల్ హెచ్ఎం సుకృత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# డేవిడ్ రెడ్డితో.. ఉక్రెయిన్ భామ

మంచు మనోజ్ నటిస్తున్న కొత్త సినిమా "డేవిడ్ రెడ్డి". ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్‌పై నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమ రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా "డేవిడ్ రెడ్డి" సినిమా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో రూపొందుతున్న ఈ చిత్రం నుంచి క్రేజీ అప్డేట్ ఇచ్చారు. మేకర్స్. ఈ సినిమాలో హీరోయిన్ గా ఉక్రెయిన్ కు చెందిన, అంతర్జాతీయ నటి మారియా ర్యాబోషాప్కా నటించనుందని ఆఫీషియల్గా ప్రకటించారు. మంచు మనోజ్, మరియా ర్యాబోషాప్కా మధ్య మంచి కెమిస్ట్రీ ఉన్న సన్నివేశాలు ఆకట్టుకుంటాయని మూవీ మేకర్స్ చెబుతున్నారు.




# సొగసరి.. అచ్చియమ్మ!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషనల్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. బుచ్చి బాబు సనా దర్శకత్వం లో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిం చిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్గా నటి స్తున్న జాన్వీకపూర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సంప్రదాయ శైలిలో కనిపిస్తూ కూడా గ్లామరస్ గా ఆకట్టుకుంటున్నారు. సినిమాలో ఆమె అచ్చియమ్మ అనే పల్లెటూరి అమ్మాయిగా కనిపించ నున్నా రు. పోస్టర్‌లో మెరూన్ కలర్ ఎంబ్రాయిడరీ బ్లౌజ్, మ్యాచింగ్ లెహంగా ధరించి ఆమె స్టైలిష్ గా కనిపిస్తున్నారు. మెడలో లేయర్డ్ నెక్లెస్లు, చేతికి బ్రేస్లెట్, ఎరుపు రంగు రౌండ్ సన్గ్లాసెస్ ఆమె లుక్కు ప్రత్యేక ఆకర్షణను అంది స్తున్నాయి. లూజ్ హెయిర్, కాన్ఫిడెంట్ పోజ్ ట్రెడిషనల్ చార్మ్ కు మోడర్న్ టచ్ను జోడించారు. ఇదే సందర్భంగా చిత్రబృందం జాన్వీ కపూర్ కు ఆమె స్పెషల్ బర్త్డే ట్రిబ్యూట్ వీడి యోను కూడా విడుదల చేసింది



# భోగి.. అవతారం

## శర్వానంద్ కొత్త లుక్

టాలీవుడ్ యంగ్ హీరో, ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ భోగి నుంచి విడుదలైన కొత్త పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న ఆ పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన కొత్త మాస్ లుక్ ను విడుదల చేయగా, అందరినీ ఓ రేంజ్ లో ఆకట్టుకుంటోంది.

ఈ పోస్టర్ లో శర్వానంద్ పూర్తిగా భిన్నమైన అవతార్ లో కనిపిస్తున్నారు. ముదురు గడ్డంతో, చెమటలతో నిండిన ముఖం, నోటిలో బీడీ, కళ్లలో ఇంటెన్సిటీతో ఆయన లుక్ ఎంతో రఫ్ అండ్ రగ్డ్ గా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఎక్కువగా క్లాసీ రోల్స్ లో కనిపించిన శర్వానంద్.. ఇప్పుడు భోగి సినిమాలో మాత్రం మాస్ రోల్ లో నెవ్వర్ బిఫోర్ అనేలా కనిపించి ప్రేక్షకులతోపాటు అభిమానులను సర్ప్రైజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.

సినిమాలో శర్వానంద్ గంగ అనే పవర్ ఫుల్ రోల్ లో నటిస్తున్నారు. "నిశ్శబ్దంలో జన్మించిన తుఫాను.. విస్ఫోటనం కోసం వేచి ఉన్న కోపం" అనే ట్యాగ్ లైన్ తో విడుదల చేసిన పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. త్వరలో భోగి వరల్డ్ లో గంగ కోపాన్ని చూడబోతోందని చిత్రబృందం తెలిపింది. అదే సమయంలో కొత్త పోస్టర్ అదిరిపోయిందని, సినిమాపై హైప్ పెరిగిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# బాలీవుడ్‌లో..ప్రీతి


## నగ్జిల్లా సినిమాలో ఛాన్స్

కన్నప్ప' చిత్రంతో ప్రీతీ ముకుందన్ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన బ్యూటీ. అప్పటికే టాలీవుడ్ లో 'ఓం బీం భుష్ 'అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చినా? ఆ సినిమా రీచ్ అవ్వకపోడంతో ప్రీతీ పేరు ఎక్కువ బయటకు రాలేదు. అలాగని 'కన్నప్ప' హిట్ చిత్రం కాదు. మంచు ఫ్యామిలీ సినిమా కావడం సహా పాన్ ఇండియాలో పెద్ద ఎత్తున ప్రచారం దక్కడంతో? ప్రీతీ ముకుందన్ పేరు టాలీవుడ్ లో సంచలనంగా మారింది. నెమలి పాత్రలో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అందం, అభినయంతో మంత్ర ముగ్దుల్నిచేసింది. ఆ తర్వాత మళ్లీ మరో తెలుగు సినిమాలో ఛాన్స్ అందుకోలేదు. కానీ ఈ బ్యూటీ చాప కింద నీరులా బాలీవుడ్ లో కూడా విస్తరిస్తుంది. ఏకంగా ఓ సినిమా షూటింగ్ ని సైతం క్లైమాక్స్ కు తీసుకొచ్చి సర్ ప్రైజ్ చేసింది. ఇంతకీ ఏంటా సినిమా అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా మృగ్ దీప్ సింగ్ లాంబా 'నాగ్జిల్లా' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్లగా చాలా మంది భామల్ని పరిశీలించారు. కానీ ఎవర్ని ఎంపిక చేసారు ? అన్నది మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. దీంతో హీరోయిన్ స్థానం ఇంకా ఖాళీగానే ఉందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆ స్థానంలో ప్రీతీముకుందన్ ఎంపిక చేసి సైలెంట్ గా షూటింగ్ కూడా పూర్తి చేస్తున్నారని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందులో కార్తీక్ ఆర్యన్ నాగ్ అనే సర్పం పాత్ర పోషిస్తున్నాడు. ప్రీతీ ముందుకుందన్ పాత్ర ఎలా ఉంటుంది? అన్నది మాత్రం రివీల్ చేయలేదు.



# హాట్ బ్యూటీ.. త్రిషా!

సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కొన్నేళ్లుగా తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరిస్తున్న స్టార్ అండ్ సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్ గా క్రేజ్ సంపాదించుకున్న త్రిష.. ఇప్పటికీ అదే గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా త్రిష ఎంతో యాక్టివ్ గా ఉంటారు. తరచూ తన ఫోటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ట్రెండింగ్ లో నిలుస్తుంటారు. తాజాగా ఆమె చీరకట్టులో దిగిన ఫోటోలు షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. క్రీమ్ కలర్ పట్టుచీరలో త్రిష కనిపించిన ఆ ఫోటోలు అభిమానులను, సినీ ప్రియులను ఫిదా చేస్తున్నాయి. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా త్రిష ఎంతో యాక్టివ్ గా ఉంటారు. తరచూ తన ఫోటోలు, వీడియోలను అభిమానులతో పంచు కుంటూ ట్రెండింగ్ లో నిలుస్తుంటారు. తాజాగా ఆమె చీరకట్టులో దిగిన ఫోటోలు షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. క్రీమ్ కలర్ పట్టుచీరలో త్రిష కనిపించిన ఆ ఫోటోలు అభిమానులను, సినీ ప్రియులను ఫిదా చేస్తున్నాయి.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794